ప్రకాశం జిల్లా తేది:08.03.2024

ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా భరోసా కల్పిస్తూ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు

త్వరలో జరగబోయే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చేపడుతున్న ముందస్తు చర్యల్లో భాగంగా శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించుటకుగాను ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర రెడ్డి ఐపియస్ గారి ఆదేశాల మేరకు ఒంగోలు టు టౌన్ సీఐ జగదీష్ శుక్రవారం ఒంగోలులోని గోపాల్ నగరం, కమ్మపాలెం మరియు ఇస్లాం పేట ప్రాంతాల్లో కేంద్ర పోలీసు బలగాలు (BSF), సివిల్ పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శక నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ప్రజలకు మేమున్నామనే భరోసా కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని, ఎన్నికల్లో ప్రజలు అధైర్య పడకుండా నిర్భయముగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ సంసిద్ధంగా సన్నద్ధంగా ఉందని, ఎన్నికలను ప్రశాంత యుతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.




ఓం
మదన్ రైస్ ట్రేడర్స్


8367633674